Telugu vratalu - www.greatertelugu.com

# రథసప్తమీ వ్రతకల్పము

శ్రీరస్తు

సూర్యుని ఏకాదశ మంత్రములు : ఓం మిత్రాయ నమః ; ఓం రవయే నమః ;
ఓం సూర్యాయ నమః ; ఓం భానవే నమః ; ఓం ఖగాయ నమః ; ఓం పూష్ణే నమః ;
ఓం హిరణ్యగర్భాయ నమః ; ఓం మరీచయే నమః ; ఓం ఆదిత్యాయ నమః ;
ఓం సవిత్రే నమః ; ఓం అర్కాయ నమః ; ఓం భాస్కరాయ నమః.

(ఏ రోజున అరుణోదయ కాలంలో సప్తమీతిథి ఉందో, ఆరోజునే స్నానాన్నీ, రథసప్తమీ వ్రతాన్నీ చేయాలి. ఒకవేళ రెండు రోజులలోని అరుణోదయాలలోనూ సప్తమి ఉంటే, మొదటిరోజే రథసప్తమిగా భావించాలి. షష్ఠినాడు ఒంటిపూట భోజనంతో ఉండి, సప్తమినాడు అరుణోదయాన్నే (ఉదయాన్నే) స్నానంచేసి, సువర్ణ-రజత-తామ్ర-లోహ పాత్రలలో దేనిలోనైనా తైలంపోసి దీపం వెలిగించి, సూర్య ప్రతిమని లిఖించి, షోడశోపచారాలతోనూ పూజించాలి. ఆ పుణ్యకాలం సంక్రాంతీ పుణ్యకాలం వంటిది. అలాంటి పుణ్యకాలంలో గంగాది నదులలో దీపాలని వదిలి, పితృతర్పణం మొదలైనవి ఆచరించి, సూర్యోపాసనచేసినవారికి - గత ఏడు జన్మలలో చేసిన పాపాలూ కూడా తొలగిపోతాయి. షష్ఠీ సప్తమీ యోగము ' పద్మకం ' అని చెప్పబడుతోంది. ఇటువంటి యోగం వేయి సూర్యగ్రహణాలతో సమానమని గర్గ మహామునిచే బోధించబడింది).

ఇంటిలో ఈశాన్య మూలలో స్థలమును శుద్ధి చేసి, అలికి, బియ్యపు పిండితోగాని, రంగుల చూర్ణములతో గాని, ముగ్గులు పెట్టి, దైవస్థాపన నిమిత్తమై ఒక పీటను వేయాలి. పీటమరీఎత్తుగాగాని, మరీ పల్లముగా గానీ ఉండకూడదు. పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి, కుంకుమతో బొట్టుపెట్టి, వరి పిండి (బియ్యపుపిండి) తో ముగ్గు వేయాలి. సాధారణంగాఅష్టదళపద్మాన్నేవేస్తారు. పూజ చేసేవారు తూర్పుముఖంగా కూర్చోవాలి. ఏ దైవాన్ని పూజింజబోతున్నారో ఆ దైవంయొక్క ప్రతిమనుగాని, చిత్రపటమునుగాని ఆ పీటపై ఉంచాలి.ముందుగా పసుపుతో గణపతిని తయారు చేసి (పసుపును షుమారు అంగుళం సైజులో త్రికోణ ఆకృతిలో ముద్దగాచేసి), దానికి కుంకుమ బొట్టు పెట్టి, పిదప ఒకపళ్ళెంలోగాని,క్రొత్తతుండుగుడ్డమీదగానిబియ్యంపోసిదానిపై ఒక తమలపాకునుంచి, అందు పసుపు గణపతినుంచి అగరువత్తులు వెలిగించాలి. ఇపుడు పూజకు కావలసిన వస్తువులను అమర్చుకోవాలి. దీపారాధన నైఋుతి దిశలో చేయవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com


**పూజకు కావలసిన వస్తువులు-దీపారాధన విధానము :** దీపారాధన చేయుటకు కుంది (ప్రమిద) వెండిదిగాని, ఇత్తడిదిగాని, మట్టిదిగాని వాడవచ్చును. కుందిలో 3 అడ్డవత్తులు 1 కుంభ వత్తి (మధ్యలో) వేసి నూనెతో తడుపవలెను. ఇంకొక అడ్డవత్తి నూనెతో తడిపి ఏకహారతిలో (కర్పూర హారతికి వాడే వస్తువు) వేసి ముందుగా ఏకహారతిలో వేసిన వత్తిని అగ్గిపుల్లతో వెలిగించి, వెలిగించిన వత్తితో కుందిలోని 1 అడ్డవత్తి 1 కుంభవత్తి వెలిగించవలెను. తర్వాత చేయి కడుక్కుని నూనె కుంది నిండావేసి పిదప ఆ కుందికి మూడు చోట్ల కుంకుమ అలంకారము చేయవలెను. తర్వాత అక్షతలు వేసి దీపారాధనను లక్ష్మీస్వరూపముగా భావించి నమస్కారము చేయవలెను. కుందిలో మిగిలిన రెండు అడ్డవత్తులు పూజా సమయంలో ధూపము చూపిన తరువాత దీపము చూపించుటకు వాడవలెను. దీపారాధనకు నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని, ఆవునెయ్యిగాని వాడవచ్చును. మనము ఆచమనము చేసినటువంటి పంచపాత్రలోని నీళ్లు దేవుని పూజకు వినియోగించరాదు. పూజకు విడిగా ఒకగ్లాసుగాని, చెంబుగాని తీసుకొని దానిలో శుద్ధ జలమును పోసి ఆ చెంబునకు కలశారాధన చేసి ఆ నీళ్లు మాత్రమే దేవుని పూజకు ఉపయోగించవలెను.

**రథసప్తమీ వ్రతపూజకు కావలసిన ముఖ్య వస్తువులు :** సూర్యుని ప్రతిమ (శక్తి కొలది బంగారం, వెండి లేదా రాగిరేకుపై లిఖించినది) లేదా చిత్రపటము, పువ్వులు, కొబ్బరికాయలు, పళ్లు, పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అక్షతలు, అగ్గిపెట్టె, అగరువత్తులు, వస్త్ర, యజ్ఞోపవీతములు, నివేదనకు ప్రత్యేకముగా సూర్యునికి ప్రీతికరమైన చక్రపొంగలి (క్షీరాన్నం) చేయాలి. ఇంకను వీలైనచో పిండివంటలు మొ॥వి సిద్ధము చేసుకొనవలెను.

పిమ్మట యజమానులు (పూజచేసేవారు) ఈ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి. ఈ నామములు మొత్తం 24 కలవు.

1. 'ఓం కేశవాయ స్వాహా' అని చెప్పుకుని చేతిలో నీరు తీసుకొని లోనికి తీసుకోవాలి.
2. 'ఓం నారాయణాయ స్వాహా' అనుకుని ఒకసారి
3. 'ఓం మాధవాయ స్వాహా' అనుకుని ఒకసారి జలమును పుచ్చుకోవలెను. తరువాత
4. 'ఓం గోవిందాయ నమః' అని చేతులు కడుగుకోవాలి.
5. 'విష్ణవేనమః' అనుకుంటూనీళ్ళుత్రాగి,మధ్యవ్రేలు,బొటనవ్రేళ్లతోకళ్లుతుడుచుకోవాలి.

Telugu vratalu -
www.greatertelugu.com



6. 'ఓం మధుసూదనాయ నమః' అని పై పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

7. 'ఓం త్రివిక్రమాయ నమః' క్రింది పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

8,9. 'ఓం వామనాయ నమః' 'ఓం శ్రీధరాయ నమః' ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్లు చల్లుకోవాలి.

10. ఓం హృషీకేశాయ నమః ఎడమ చేతితో నీళ్లు చల్లాలి.

11. ఓం పద్మనాభాయ నమః పాదాలపై ఒక్కొక్క చుక్క నీరు చల్లుకోవాలి.

12. ఓం దామోదరాయ నమః శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవలెను.

13. ఓం సంకర్షణాయ నమః చేతివ్రేళ్లు గిన్నెలా వుంచి గడ్డము తుడుచుకోవలెను.

14. ఓం వాసుదేవాయ నమః వ్రేళ్లతో ముక్కును వదులుగా పట్టుకోవలెను.

15,16. ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం అనిరుద్ధాయ నమః నేత్రాలు తాకవలెను.

17,18. ఓం పురుషోత్తమాయ నమః ఓం అధోక్షజాయ నమః రెండు చెవులూ తాకవలెను.

19,20. ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః బొడ్డును స్పృశించవలెను.

21. ఓం జనార్దనాయ నమః చేతివ్రేళ్లతో వక్ష స్థలం, హృదయం తాకవలెను.

22. ఓం ఉపేంద్రాయ నమః చేతి కొనతో శిరస్సు తాకవలెను.

23,24. ఓంహరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః కుడి మూపురమును ఎడమ చేతితోను, ఎడమ మూపురమును కుడిచేతిఆచమనము చేసిన తరువాత ఆచమనము చేసి, వెంటనే సంకల్పము చెప్పుకోవలెను.

ఆచమనము అయిన తరువాత, కొంచెం నీరు చేతిలో పోసుకుని నేలపై చిలకరించుతూ ఈ శ్లోకము పఠించవలెను.

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమిభారకాః
యేతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామ్య : ఓం భూః - ఓం భువః ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః - ఓగ్ ం సత్యం - ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీధియోయోనః ప్రచోదయాత్- ఓం ఆపోజ్యోతిరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం అని సంకల్పము చెప్పుకొనవలెను.

సంకల్పము : మమ ఉపాత్త సమస్తదురితక్షయద్వారాశ్రీపరమేశ్వరముద్దిశ్యశ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే ఆద్య బ్రహ్మణః

Telugu vratalu -
www.greatertelugu.com



(ఇక్కడ శ్రీ మహావిష్ణో రాజ్ఞయా అని కూడా చెప్పవచ్చు) ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరతవర్షే భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (మనకు శ్రీశైలము ప్రధాన క్షేత్రము కావున మనము శ్రీశైలమునకు ఏ దిక్కున ఉన్నామో ఆ దిక్కు చెప్పుకొనవలెను), కృష్ణా గోదావర్యోః మధ్యప్రదేశే (మనం ఏఏ నదులకు మధ్యన ఉన్నామో ఆయా నదుల పేర్లు చెప్పుకొనవలెను), శోభన గృహే (అద్దె ఇల్లు అయినచో వసతిగృహే అనియు, సొంత ఇల్లయినచో స్వగృహే అనియు చెప్పుకొనవలెను), సమస్తదేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన .......సంవత్సరే, (ఇక్కడ తెలుగు సంవత్సరమును అంటే పూజ చేయునపుడు ఏ సంవత్సరము జరుగుచున్నదో ఆ సంవత్సరము యొక్క పేరును చెప్పుకోవలెను), ........అయనే, (సంవత్సరమునకు రెండు అయనములు-ఉత్తరాయణము, దక్షిణాయనము. జనవరి 15 మకర సంక్రమణం మొదలు జూలై 14 కర్కాటక సంక్రమణం వరకు ఉత్తరాయణము, జూలై 15 కర్కాటక సంక్రమణం నుండి మరల జనవరి 14 పెద్దపండుగ అనగా మకర సంక్రమణం వరకు దక్షిణాయనం. పూజచేయునపుడు ఏ అయనము జరుగుచున్నదో దానిని చెప్పవలెను) ...... ఋతుః, (వసంత, గ్రీష్మ, వర్ష మొ॥ ఋతువులలో పూజ సమయములో జరుగుచున్న ఋతువు పేరు) ........మాసే, (చైత్ర, వైశాఖ మొ॥ పన్నెండు మాసములలో పూజ సమయములో జరుగుచున్న మాసం పేరు) .....పక్షే, (నెలకు రెండు పక్షములు పౌర్ణమికి ముందు శుక్లపక్షము, అమావాస్యకు ముందు కృష్ణపక్షములు వీటిలో పూజ జరుగుచున్న సమయమున గల పక్షము పేరు) .....తిథౌ, (ఆరోజు తిథి) ....వాసరే (ఆరోజు ఏ వారమనదీ చెప్పుకొని) శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణేఏవంగుణవిశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం పురుషులైనచో శ్రీమాన్ ....... గోత్రస్య..... నామధేయః, శ్రీమత్యః, గోత్రస్య, నామధేయస్య అనియు,స్త్రీలైనచోశ్రీమతి,గోత్రవతి,నామధేయవతి, శ్రీమత్యాః,గోత్రవత్యాః,నామధేయవత్యాఃఅనియు(పూజచేయువారి గోత్రము, నామము చెప్పి) నామధేయస్యః ధర్మపత్నీ సమేతస్య (పురుషులైనచో) మమ సహకుటుంబస్య, క్షేమ స్థైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్షఫలపురుషార్థసిద్ధ్యర్థం,పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం సకలవిధ మనోవాంఛాఫలసిద్ధ్యర్థం,

Telugu vratalu -
www.greatertelugu.com


శ్రీ సూర్యనారాయణమూర్తి దేవతా ముద్దిశ్య శ్రీ సూర్యనారాయణమూర్తి దేవతా ప్రీత్యర్థం (ఏదేవునిపూజించుచున్నామోఆదేవునియొక్క పేరుచెప్పుకొని)సంభవద్భిరుపచారైః సంభవతానియమేన సంభవతా ప్రకారేణ యావచ్ఛక్తి (నాకు తోచిన రీతిలో, నాకు తోచిన నియమములతో, నాకు తోచిన విధముగా, భక్తి శ్రద్ధలతో సమర్పించుకొంటున్న పూజ) ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. తదంగ కలశపూజాం కరిష్యే ॥ పిదప కలశారాధనను చేయవలెను.

కలశపూజను గూర్చిన వివరణ : వెండి, రాగి, లేక కంచు గ్లాసులు (లేదా పంచపాత్రలు) రెండింటిలో శుద్ధ జలమును తీసుకొని ఒకదానియందు ఉద్ధరిణిని, రెండవదానియందు అక్షతలు, తమలపాకు, పువ్వు ఉంచుకొనవలెను. రెండవపాత్రకు బయట మూడు వైపులా గంధమును వ్రాసి కుంకమను అద్దవలెను. ఇట్లు చేయునపుడు గ్లాసును గుండ్రముగా త్రిప్పుచూ గంధమును గాని, కుంకుమనుగాని పూయరాదు. గంధమును ఉంగరపు వేలితో పూయవలెను. కుంకుమ అక్షతలు వగైరా బొటన, మధ్య, ఉంగరపు వ్రేళ్లను కలిపి సమర్పించవలెను. యజమానులు (ఒక్కరైతే ఒకరు, దంపతులైతే ఇద్దరూను) ఆ కలశాన్ని కుడిచేతితో మూసివుంచి, ఇలా అనుకోవాలి.

ఈ విధముగా కలశమును తయారుచేసి పూజను చేయునపుడు మొదటగాఈ శ్లోకమును చదువవలెను.

మం॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మామధ్యేమాతృ గణాస్మృతాః ॥
ఋగ్వేదో థ యజుర్వేదస్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః
శ్లో॥ గంగైచ యమునేచైవ కృష్ణే, గోదావరి, సరస్వతీ, నర్మదా సింధు
కావేర్యా జలేస్మిన్ సన్నిధిం కురు ॥

ఇక్కడ ఇలా శ్లోకము ముగిసిన తరువాత ఆయాతు శ్రీ సూర్యనారాయణమూర్తయే నమః (ఏ దేవుని పూజైతే చేస్తున్నామో ఆ దేవుని పేరును చెప్పవలెను)పూజార్థం మమ దురితక్షయకారకాః కలశోదకేన ఓం దేవం సంప్రోక్ష్య (కలశమందలి ఉదకమును దేవునిపై చల్లాలి), ఓం ఆత్మానం సంప్రోక్ష్య అని (ఆ నీటిని తనపై చల్లుకోవాలి) ఓం పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య (పూజాద్రవ్యములపై కూడా చల్లాలి) కలశమందలి నీటిని పై మంత్రం చదువుతూ పువ్వుతోగాని, ఆకుతోగానీ చల్లాలి.

Telugu vratalu
www.greatertelugu.com


మార్జనము : ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యస్స్మరే త్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥
అని పిదప కాసిని అక్షతలు, పసుపు, గణపతిపై వేసి, ఆయనను తాకి నమస్కరించి ప్రాణప్రతిష్ఠాపనచేయవలెను.ప్రాణప్రతిష్ఠఅనగా:శ్రీమహాగణాధిపతయేనమః ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తస్సుముహూర్తోస్తుతథాస్తు.తరువాతఇలాచదువుతూవిఘ్నేశ్వరునికి నమస్కరించవలెను.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే ॥
సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కంధపూర్వజః
షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥

అనిప్రార్థించిపిమ్మటసూర్యునికిషోడశోపచారపూజనుచేయవలెను.షోడశోపచారములనగా ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కారం, ప్రదక్షిణములు మొదలగునవి.

**అథ షోడశోపచార పూజాః**

**ధ్యానం**

శ్లో॥ ధ్యేయస్సదా సవితృమండల మధ్యవర్తీ ।
నారాయణ స్సరసిజాసన సన్నివిష్టమ్॥
కేయూరవా న్మకర కుండల వాన్కిరీటీ ।
హారీ హిరణ్మయ వపుర్ధృతశ్శంఖచక్రః ॥
శ్లో॥ నమస్సవిత్రే జగదేక చక్షుషే ।
జగత్ప్రసూతి స్థితినాశ హేతవే ।
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే ।
విరించి నారాయణ శంకరాత్మనే ॥ ప్రాణప్రతిష్ఠాపనం కుర్యాత్.

Telugu vratalu
www.greatertelugu.com

ధ్యానం : ఓం భూర్భువస్స్వః । ఓం హ్రాం । ఓం హగ్గస శ్శుచిషత్ ॥
శ్లో॥ ఆవాహయే జగన్నాథం భాస్కరం విశ్వరూపిణమ్ ।
రవి వారాది దైవత్యం భాస్కరం పజయామ్యహమ్ ॥
ఓం హ్రాం ఓం మిత్రాయనమః ధ్యాయామి ॥
ఓం శ్రీ సూర్యాయ నమః ధ్యాయామి - ధ్యానం సమర్పయామి అని సూర్యుని మనస్సున ధ్యానించి నమస్కరించవలెను.
ఆవాహనం : ఓం శ్రీ సూర్యాయ నమః ఆవాహయామి. ఆవాహనార్థం అక్షతాం సమర్పయామి. అనగా మనస్ఫూర్తిగా దేవుని మన ఇంట్లోకి ఆహ్వానించడం. అట్లు మనస్సున స్మరిస్తూ అక్షతలు దేవునిపై వేయవలెను.
ఆసనం : ఓం భూర్భువస్స్వః । ఓం హ్రీం । ఓం వసురన్తరిక్షసత్ ॥
శ్లో॥ దివాకర నమస్తుభ్యం సర్వలోకైక నాయక ।
దివ్య సింహాసనం దేవ స్వీకురుష్వ రవి ప్రభో ॥
ఓం హ్రీం ఓం రవయేనమః నవరత్నఖచిత స్వర్ణసింహాసనం సమర్పయామి ॥
ఓం శ్రీ సూర్యాయ నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. సింహాసనార్థం అక్షతాం సమర్పయామి. దేవుడు కూర్చుండుటకై మంచి బంగారుపీట వేసినట్లు అనుకుంటూ అక్షతలు వేయవలెను.
పాద్యం : ఓం భూర్భువస్స్వః । ఓం హ్రూం । ఓం హోతావే దిషత్ ॥
శ్లో॥ గ్రహరాజ నమస్తుభ్యం పాద్యంగంధాది భిర్యుతం ।
స్వచ్ఛం పాద్యం మయాదత్తం సంగృహాణ దివాకర ॥
ఓం హ్రూం ఓం సూర్యాయనమః పాదయోః పాద్యం సమర్పయామి ॥
ఓం శ్రీ సూర్యాయ నమః పాదౌః పాద్యం సమర్పయామి. దేవుడు కాళ్లు కడుగుకొనుటకు నీరు ఇస్తున్నామని మనసునఅనుకుంటూ పువ్వుతో పంచపాత్రలోని నీరు అదే గిన్నెలో ఉద్ధరిణెతో వదలవలెను.
అర్ఘ్యం : ఓం భూర్భువస్స్వః । ఓం హ్రైం । ఓం అతిథిర్దురోణసత్ ॥
శ్లో॥ గంగాజలం సమానీతం రక్తపుష్పాది భిర్యుతం ।
అర్ఘ్యం గృహాణ భగవన్ మార్తాండాయ నమోనమః ॥
ఓం హ్రైం ఓం భానవేనమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి ॥

Telugu vratalu -
www.greatertelugu.com


ఓంశ్రీ సూర్యాయనమః హస్తౌః అర్ఘ్యం సమర్పయామి. దేవుడు చేతులు కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనసున తలుస్తూ, ఉద్ధరిణితో నీరు వేరొక గిన్నెలో వదలవలయును.

ఆచమనీయం : ఓం భూర్భువస్స్వః ఓం హ్రాం । ఓం నృషద్వ రసత్ ।
పద్మపత్ర జగచ్చక్షుః పద్మాసన సమప్రభ
ప్రద్యోతన పవిత్రంచ దదామ్యాచమనం కురు ॥

ఓం హ్రాం ఓం ఖగాయనమః ముఖే ఆచమనం సమర్పయామి. ఓం శ్రీ సూర్యాయ నమః ముఖేఆచమనీయంసమర్పయామి.అంటూదేవునిముఖముకడుగుకొనుటకైనీళ్ళిస్తున్నామని మనమున తలుస్తూ పైన చెప్పిన పాత్రలో ఉద్ధరిణెతో ఒకమారు నీరు వదలవలెను.

సూచన : అర్ఘ్యం, పాద్యం, ఆచమనం మొదలగు వాటికి ఉద్ధరిణెతో నీరు వేరొక పాత్రలో వదలవలెను. అరివేణంలో వదలరాదు.

మధుపర్కం : ఓం భూర్భువస్స్వః ఓం హ్రః ఓం ఋత సద్యై మసత్
మధ్వాజ్యదధి సంయుక్తం శర్కరాక్షీర సంయుతం
మధుపర్కం గృహాణేదం మయాతుభ్యం సమర్పితమ్ ।
ఓం హ్రః ఓం పూష్ణేనమః మధుపర్కం సమర్పితమ్.

ఓం శ్రీ సూర్యాయ నమః మధుపర్కం సమర్పయామి. స్వామివారికి స్నానం చేయుటకు వస్త్రమిచ్చుచున్నామని తలుస్తూ, ఈ మధుపర్కంను (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొనవలెను) ఆయన ప్రతిమకు అద్దవలెను.

పంచామృతస్నానం : శ్లో॥ పంచామృతేన స్నపనం భాస్కరస్య కరోమ్యహమ్
నశ్యంతు పంచపాపాని సూర్యదేవ ప్రసాదతః ॥
ఆప్యాయస్వేతి పంచమంత్రైః పంచామృత స్నానమ్

1.(క్షీరం)ఓం ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమవృష్ణ్యమ్ । భవా వాజస్య సంగథే ॥

2. (దధి) ఓం దధిక్రావ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః । సురభినో ముఖా కరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్

3. (ఘృతం)ఓం ఘృతం మిమిక్షే ఘృతమస్య యోని ర్ఘృతే శ్రితో ఘృత మ్వస్యధామ । అనుష్వధ మావహమాదయస్వ స్వాహా కృతం వృషభవక్షి హవ్యమ్ ॥

4. (శర్కర) ఓం యమాయత్వామఖాయత్వా సూర్యస్య త్వాత వసే ।
దేవస్త్వా సవితా మధ్వానక్తు పృథివ్యాసగ్గ్ స్పృశస్పాహి అర్చిరసిశోచిరసితపోసి ॥

Telugu vratalu
www.greatertelugu.com


5. (మధు) ఓం మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సిధ్వవః మాధ్వీర్నస్సన్త్వో షధీః ।
మధునక్త ముతోషసో మధుమత్పార్థివగ్గరజః మధుద్యౌరస్తునః పితా
మధుమాన్నో వనస్పతిర్మధుమాం అస్తు సూర్యః మాధ్వీర్గావో భవస్తువః ॥
ఇతిపూష్ణేనమఃపంచామృతస్నానంసమర్పయామిఅనిస్నానమునకుపంచామృతములతో కూడిన నీరు ఇచ్చునట్లు భావించి ఆవునెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు, తేనే, పంచదార కలిపిన పంచామృతమును స్వామిపై ఉద్ధరిణెతో చల్లవలెను.

శుద్ధోదక స్నానం : శ్లో॥ గంగాజలం సమానీతం గంధకర్పూర సంయుతం ।
స్నపయామిత్రిలోకేశ గృహ్యతాం వైదివాకర ।
ఓం హ్రః ఓం పూష్ణేనమః శుద్ధోదకస్నానం సమర్పయామి ॥
ఓం శ్రీ సూర్యాయ నమః శుద్ధోదకస్నానం సమర్పయామి. పంచపాత్రలోని శుద్ధ నీటిని పువ్వుతో దేవునిపై చల్లవలెను.

వస్త్రయుగ్మం : ఓం భూర్భువస్స్వః ఓం హ్రాం ఓం అబ్జాః
శ్లో॥ దివాకర నమస్తుభ్యం పాపం నాశయభాస్కర
రక్తవస్త్రమిదం దేవ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
ఓం హ్రాం ఓం హిరణ్యగర్భాయనమః రక్తవస్త్రద్వయం సమర్పయామి.
ఓం శ్రీ సూర్యాయ నమః వస్త్రయుగ్మం సమర్పయామి అనుచు వస్త్రమును (పైన చెప్పినట్లు ప్రత్తిని గండ్రని బిళ్ల ఆకారములో చేసి కుంకుమలో అద్దినచో అది వస్త్రమగును) స్వామివారి ప్రతిమకు అద్దవలెను.

యజ్ఞోపవీతం : ఓం భూర్భువస్స్వః ఓం హ్రీం ఓం గోజాః
శ్లో॥ అహః పతే నమస్తుభ్యం తీక్ష్ణాంశుపతయే నమః
ఉపవీతం మయా దత్తం సంగృహాణ దివాకర ॥
ఓం హ్రీం ఓం మరీచయేనమః యజ్ఞోపవీతం సమర్పయామి.
ఓం శ్రీ సూర్యాయ నమః ఉపవీతం సమర్పయామి అనగా జందెమును ఇవ్వవలెను. ఇదియును ప్రత్తితో చేయవచ్చును. ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన వ్రేలు, మధ్య వ్రేలితో మధ్య మధ్య నలుపుతూ పొడవుగా చేసి, కుంకుమ అద్దవలెను. దీనిని పురుష దేవతా పూజకు మాత్రమే సమర్పించవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com

గంధం : శ్లో॥ గోరోచన సమాయుక్తం కస్తూర్యాది సమన్వితం ।
గంధం దాస్యామిదేవేశ సంగృహాణ దివాకర ॥
ఓం హ్రాం ఓం ఆదిత్యాయనమః రక్తచందనం సమర్పయామి.
ఓంశ్రీ సూర్యాయ నమః గంధాన్ సమర్పయామి. ముందుగా తీసిపెట్టుకున్న గంధమును కుడిచేతిఉంగరంవ్రేలుతో4 లేదా 5 చుక్కలు పడునట్లు స్వామివారి ప్రతిమపై చల్లవలెను.
అక్షతాన్ : శ్లో॥ అక్షతాన్ దేవదేవేశ రక్తగంధ సమన్వితాన్
గృహాణ సర్వలోకేశ మయాదత్తాన్ సురేశ్వర॥
శ్రీ సూర్యనారాయణ పరబ్రహ్మణేనమః రక్తాక్షతాన్ సమర్పయామి.
ఓం శ్రీ సూర్యాయ నమః అక్షతాన్ సమర్పయామి. (అక్షతలు అనగా కొద్ది బియ్యమును తడిపి పసుపువేసి కలుపవలెను) అక్షతలు తీసుకొని స్వామివారి ప్రతిమపై చల్లవలెను.
సర్వాభరణాని : శ్లో॥ రత్నమాణిక్య సంయుక్తం భూషణాని విశేషతః ।
మయాదత్తాని గృహీష్వ పద్మగర్భసముద్యతే ॥
శ్రీ సూర్యాయ నమః ముక్తాభరణాని సమర్పయామి.
ఓం శ్రీ సూర్యాయ నమః సర్వాభరణం సమర్పయామి. శక్తి కొలది ఆభరణములను స్వామివద్ద వుంచి పూజించవలయును.
పుష్ప పూజ : శ్లో॥ రక్తవర్ణాని పుష్పాణి పద్మాని వివిధాని చ ।
మల్లికాదీని పుష్పాణి గృహాణ సురపూజిత ॥
ఓం హ్రైం ఓం సవిత్రేనమః పుష్పం సమర్పయామి.
ఓం శ్రీ సూర్యాయ నమః పుష్పాణి సమర్పయామి. స్వామివారికి పువ్వులతో అలంకరించి, పువ్వులతో పూజించవలయును.
పిదప శ్రీ సూర్యునికి అథాంగపూజను చేయవలెను. ఈ క్రింది నామములను చదువుచు ఒక్కొక్క నామమునకు స్వామిపై అక్షతలు లేదా పసుపు లేదా కుంకుమను వేస్తూ పూజ చేయవలెను.
అథాంగ పూజ
ఓం శ్రీ సూర్యాయ నమః పాదౌ పూజయామి; ఓం శ్రీ దివాకరాయ నమః జంఘే పూజయామి; ఓం శ్రీ ప్రభాకరాయ నమః జానుయుగ్మం పూజయామి;
ఓం శ్రీ భాస్కరాయనమః నమః ఊరూ పూజయామి; ఓం శ్రీ జగన్నాథాయ నమః కటిం పూజయామి; ఓం శ్రీ త్రయీమయాయ నమః నాభిం పూజయామి;

Telugu vratalu
www.greatertelugu.com

ఓం శ్రీ ఆదిత్యాయ నమః కుక్షిం పూజయామి; ఓం శ్రీ ద్యుమణయే. నమః
వక్షస్థలం పూజయామి; ఓం శ్రీ సుబాహవే నమః బాహూ పూజయామి;
ఓం శ్రీ రవయే నమః పార్శ్వౌ పూజయామి; ఓం శ్రీ జ్యోతిషాంపతయే నమః
భుజా పూజయామి; ఓం శ్రీ త్రైలోక్యాయ నమః కంఠం పూజయామి;
ఓం శ్రీ తిమిరాపహారాయ నమః ముఖం పూజయామి; ఓం శ్రీ దివ్యచక్షుషే నమః
నేత్రేపూజయామి;ఓంశ్రీ మణికుండలాయ నమః కర్ణౌ పూజయామి;
ఓం శ్రీ పద్మాక్షాయ నమః లలాటం పూజయామి; ఓం శ్రీ భానవే నమః
శిరః పూజయామి ఓం శ్రీ సర్వాత్మనే నమః సర్వాంగణ్యాని పూజయామి.
అనంతరం 108 పేర్లు గల అష్టోత్తర శతనామావళితో స్వామిని పూజించవలెను. ఈక్రింది నామములను చదువుచు ఒక్కొక్క నామమునకు స్వామిపై అక్షతలు లేదా పసుపు లేదా కుంకుమను వేస్తూ పూజ చేయవలెను.

**శ్రీ సూర్యాష్టోత్తర శత నామావళి (శ్రీమదథర్వణ రహస్యే)**

ఓం అరుణాయ నమః ఓం రుగ్ఘన్త్రే నమః ఓం ఉచ్ఛస్థానసమారూఢరథస్థాయనమః
ఓం శరణ్యాయ నమః ఓం ఋషిచక్రచరాయ నమః ఓం అసురారయే నమః
ఓంకరుణారసిన్ధవే నమః ఓం ఋజుస్వభావచిత్తాయ నమః ఓం కమనీయకరాయ నమః
ఓం అసమానబలాయ నమః ఓం నిత్య స్తుత్యాయ నమః40 ఓం అబ్జవల్లభాయ నమః
ఓంఆర్తరక్షకాయనమఃఓంఋకారమాతృకావర్ణరూపాయనమః
ఓం అన్తర్బహిఃప్రకాశాయ నమః ఓం ఆదిత్యాయ నమః ఓం ఉజ్వల తేజసే నమః
ఓం అచిన్త్యాయ నమః ఓం ఆదిభూతాయ నమః ఓం ఋక్షాదినాథమిత్రాయ నమః
ఓం ఆత్మరూపిణే నమః 80 ఓం అఖిలాగమవేదినే నమః ఓం పుష్కరాక్షాయ నమః
ఓం అచ్యుతాయ నమః ఓం అచ్యుతాయ నమః ఓం లుప్తదన్తాయ నమః
ఓం అమరేశాయ నమః ఓం అఖిలజ్ఞాయ నమః 10 ఓం శాన్తాయ నమః
ఓంపరస్మైజ్యోతిషేనమః ఓం అనన్తాయ నమః ఓం కాన్తిదాయ నమః
ఓం అహస్కరాయ నమః ఓం ఇవాయ నమః ఓం ఘనాయ నమః ఓం రవయే నమః
ఓం విశ్వరూపాయ నమః ఓం కనత్కనకభూషాయ నమః 50 ఓం హరయే నమః
ఓం ఇజ్యాయ నమః ఓం ఖద్యోతాయ నమః ఓం పరమాత్మనే నమః
ఓం ఇన్ద్రాయ నమః ఓం లూనితాఖిలదైత్యా నమః ఓం తరుణాయ నమః

Telugu vratalu -
www.greatertelugu.com



ఓం భానవే నమః ఓం సత్యానన్దస్వరూపిణే నమః ఓం వరేణ్యాయ నమః

ఓంఇన్ధిరామన్దిరస్థాయనమః ఓం అపవర్గ ప్రదాయ నమః ఓం గ్రహాణాంపతయే నమః 90

ఓం వన్ధనాయయాయ నమః ఓం ఆర్తశరణ్యాయ నమః ఓం భాస్కరాయ నమః

ఓం ఈశాయ నమః ఓం ఏకాకినే నమః ఓం ఆదిమధ్యాన్తరహితాయ నమః

ఓం సుప్రసననాయ నమః 20 ఓం భగవతే నమః ఓం సౌఖ్యప్రదాయ నమః

ఓం సుశీలాయ నమః ఓం సృష్టిస్థిత్యంతకారిణే నమః ఓం సకలజగతాంపతయే నమః

ఓం సువర్చసే నమః ఓం గుణాత్మనే నమః ఓం సూర్యాయ నమః

ఓం వసుప్రదాయ నమః ఓం ఘృణిభృతే నమః 60 ఓం కవయే నమః

ఓం వసవే నమః ఓం బృహతే నమః ఓం నారాయణాయ నమః

ఓం వాసుదేవాయ నమః ఓం బ్రహ్మణే నమః ఓం పరేశాయ నమః

ఓం ఉజ్జ్వలాయ నమః ఓం ఐశ్వర్యదాయ నమః ఓం తేజోరూపాయ నమః

ఓం ఉగ్రరూపాయ నమః ఓం శర్వాయ నమః ఓం శ్రీం హిరణ్యగర్భాయ నమః 100

ఓం ఊర్ధ్వగాయ నమః ఓం హరిదశ్వాయ నమః ఓం హ్రీం సంపత్కరాయ నమః

ఓం వివస్వతే నమః ఓం శౌరయే నమః ఓం ఐం ఇష్టార్ధదాయ నమః

ఓం ఉద్యత్కిరణజాలాయ నమః 30 ఓం దశదిక్సప్రకాశాయ నమః

ఓం సుప్రసన్నాయ నమః ఓం హృషీకేశాయనమః ఓం ఊర్జస్వలాయ నమః

ఓం భక్తవశ్యాయ నమః ఓం శ్రీమతే నమః ఓం వీర్యాయ నమః ఓం ఓజస్కరాయ నమః

ఓంశ్రేయసేనమఃఓంనిర్జయాయనమఃఓంజయినే నమః 70

ఓం భక్తకోటిసౌఖ్యప్రదాయినే నమః ఓం జయాయ నమః ఓం జగదానన్దహేతవే నమః

ఓంనిఖిలాగమనేనమఃఓంఊరుద్వయాభారూప నమః ఓం జన్మమృత్యుజరావ్యాధి నమః

ఓం నిత్యానన్దాయ నమః 108 యుక్తసారథయే నమః వర్జితాయ నమః

ఓంఛాయాఉషాదేవీసమేతఓంఋషివన్ధ్యాయ నమః శ్రీసూర్యనారాయణ స్వామినే నమః

సూర్యాష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి

పిదప అగరువత్తిని వెలిగించి......

ధూపం : ఓం భూర్భువస్స్వః ఓం ప్రౌం ఓం ఋతం

శ్లో॥ ధూపం గృహాణదేవేశ సర్వసౌభాగ్యదాయక

మయానివేదితం తుభ్యం గ్రహరాజ నమోస్తుతే

Telugu vratalu
www.greatertelugu.com

ఓం హ్రాం అర్కాయనమః ధూపమాఘ్రాపయామి. ధూపం సమర్పయామి అంటూ ఎడమచేత్తోగంటవాయిస్తూకుడిచేత్తోఅగరుబత్తినితిప్పుతూపొగను స్వామికి చూపవలెను.
దీపం:ఓం భూర్భువస్స్వః ఓం హ్రః ఓం బృహత్
శ్లో॥ అజ్ఞాననాశనందేవ సర్వసిద్ధి ప్రదోభవ ।
సకర్పూరాజ్యదీపంచ సంగృహాణ దివాకర ॥
ఓం హ్రః ఓం భాస్కరాయనమః దీపం దర్శయామి అని మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపు వత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లో వేసి వెలిగించి గంట మ్రోగిస్తూ ఆ దీపం స్వామికి చూపుతూ పై శ్లోకమును చదువవలెను.
నైవేద్యం: ఓం భూర్భువస్స్వః ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం
ఓం హగ్గ్ సశ్శుచిషద్వసు రంతరిక్ష సద్ధోతావే దిషదతి థిర్దు రోణసత్ ।
శ్లో॥ పరమాన్నంచ నైవేద్యం సఫలంచ సశర్కరం ।
గృహాణసర్వలోకేశ మయాదత్తం సురేశ్వర ॥
ఓంహ్రాంహ్రీంహ్రూంహ్రైంఓంమిత్ర,రవి,సూర్య,భానుభ్యోనమఃక్షీరాన్నం నివేదయామి ।
ఓం శ్రీ సూర్యాయ నమః నైవేద్యం సమర్పయామి అని పళ్ళు, కొబ్బరికాయ, ప్రత్యేక నైవేద్య మైన క్షీరాన్నం మొదలగునవి స్వామివద్దనుంచి దానిపై పువ్వుతో నీళ్లు చల్లుతూ ఎడమచేత్తోగంటవాయిస్తూ'ఓం భూర్భువ స్సువః ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, సత్యం త్వ ర్తేన పరిషించామి,
(ఋతం త్వా సత్యేతపరిషించామి అని రాత్రి చెప్పవలెను) అమృతమస్తు అమృతో పస్తరణమసి, ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓంఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, మధ్యేమధ్యే పానీయం సమర్పయామి అంటూ ఆరుమార్లు చేతితో (చేతిలోని ఉద్ధరిణితో) స్వామికి నివేదనం చూపించాలి.
పిదప ఓం శ్రీ సూర్యాయ నమః నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళయామి'అని ఉద్ధరిణితో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన అర్ఘ్యపాత్ర (పంచపాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర) లో వదలాలి. తరువాత 'పాదౌప్రక్షాళయామి'అని మరో సారి నీరు అర్ఘ్య పాత్రలో ఉద్ధరిణితో వదలాలి. పునః శుద్ధాచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి తదనంతరం ....
తాంబూలం: ఓం భూర్భువస్స్వః ఓం హ్రౌం హ్రః హ్రాం హ్రీం
ఓం నృషద్వరస దృతసద్వ్యోమసదబ్జా గోజాః

Telugu vratalu
www.greatertelugu.com


శ్లో॥ సపూగీఫల కర్పూరం నాగవల్లీదళైర్యుతం।
ముక్తాచూర్ణేన సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
ఓం హ్రౌం హ్రః హ్రాం హ్రీం ఓం ఖగపూష హిరణ్య గర్భ మరీచిభ్యోనమః తాంబూలం సమర్పయామి అని చెబుతూ తాంబూలమును (మూడు తమలపాకులు, రెండు పోకచెక్కలు, అరటిపండు వేసి) స్వామివద్ద ఉంచాలి. తాంబూలం వేసుకున్నాక నోరు కడుక్కొనుటకు నీరు ఇస్తున్నామని తలుస్తూ, 'తాంబూల చరవణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి'అంటూ ఉద్ధరిణెతో నీరు అర్ఘ్యపాత్రలో వదలాలి. పిమ్మట కర్పూరం వెలిగించి......
నీరాజనం: ఓం భూర్భువస్స్వః ఓం హ్రూం హ్రైం హ్రౌం హ్రః
ఓం ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥
శ్లో॥ నీరాజనం సుమంగళ్యం నమస్తే దివ్యతేజసే ।
ఇదంగృహాణదేవేశ మంగళం కురుభాస్కర ॥
ఓం హ్రూం హ్రైం హ్రౌం హ్రః ఓం ఆదిత్య సవితృ అర్క భాస్కరేభ్యోనమః కర్పూర నీరాజనం దర్శయామి అని కర్పూర బిళ్ళలు హారతి కుందిలో వేసి ముందుగా దీపారాధనకు వెలిగించిన దీపంతో వెలిగించి, మూడుమార్లు త్రిప్పుచూ, చిన్నగా గంట వాయించవలెను. అనంతరం మళ్లీ పువ్వుతో నీరు హారతి కుంది చివర వదులుతూ ' కర్పూర నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ' అని చెప్పి నీరాజనం స్వామివారికి చూపించి తరువాత ఇంటిలోని వారందరూ హారతిని కళ్ళకు అద్దుకోవాలి. తరువాత అక్షతలు, పువ్వులు, చిల్లర డబ్బులు చేతితో పట్టుకొని,
మంత్రపుష్పం : ఓం భూర్భువస్స్వః ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః
ఓం హగ్గ్ సశ్శు చిషద్వసు రంతరిక్ష సద్ధోతావే దిష దతి ధిర్దురోణసత్
వృషద్వరసదృత సద్వ్యోమసత్ ఓం యదేతన్మండలంతపతి ...... భవతి
శ్లో॥ భాస్కరాయ విద్మహే మహద్ద్యుతికరాయ ధీమహి ।
తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ ॥
శ్లో॥ ఆదిత్యాయ విద్మహే సహస్రకిరణాయధీమహి ।
తన్న స్సూర్యః ప్రచోదయాత్ ॥
ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః ఓం మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూషభ్యోనమఃసువర్ణమంత్రపుష్పంసమర్పయామిఅని చెప్పుకొని అక్షతలు,

Telugu vratalu
www.greatertelugu.com

పువ్వులు, చిల్లర స్వామివద్ద ఉంచవలెను. పిమ్మట ఈ దిగువ మంత్రం జపిస్తూ మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి.

ప్రదక్షిణం : ఓం భూర్భువస్స్వః ఓం హ్రాం...హ్రః ఓం అబ్జా
గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్
శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి సర్వపాప ప్రణాశన ।
సర్వాభీష్ట ఫలందేహి నమస్తే లోకబాంధవ ॥
శ్లో॥ ఛాయా సంజ్ఞా సమేతాయ రవయేలోక సాక్షిణే ।
హరయే నూరుసూతాయ సప్తాశ్వాయ నమోనమః ॥
శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ ప్రభాకర ॥

ఓం ఓం భూర్భువస్స్వః ఓం హ్రాం... హ్రః ఓం హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సవితృ అర్క భాస్క రేభ్యోనమఃఆత్మప్రదక్షిణనమస్కారాన్సమర్పయామి అశ్వారోహాన్సమర్పయామి గజారోహాన్సమర్పయామి అని శ్రీ స్వామికి చేతిలో అక్షతలు, పువ్వులు తీసుకొని లేచి నిలబడి మూడు సార్లు ఆత్మప్రదక్షిణ చేసి (అనగా తమలో తాము చుట్టూ తిరిగి) పిమ్మట సాష్టాంగ నమస్కారం చేసి (మగవారు పూర్తిగా పడుకుని తలను నేలకు ఆన్చి, ఆడువారు మోకాళ్లపై పడుకుని కుడికాలు ఎడమకాలుపై వేసి) తరువాత స్వామిపై చేతిలోనున్నఅక్షతలు,పువ్వులు చల్లి మరల తమ స్థానమున ఆసీనులై నమస్కరించుచూ

**పునఃపూజ :**

ఓం శ్రీ సూర్యాయ నమః పునఃపూజాంచ కరిష్యే అని చెప్పుకొని, పంచపాత్రలోని నీటిని చేతితో తాకి, అక్షతలు స్వామిపై చల్లుతూ ఈక్రింది మంత్రములు చదువుకొనవలెను.

ఛత్రం ఆచ్ఛాదయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి. సమస్త రాజోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార పూజాం సమర్పయామి అనుకొని, నమస్కరిస్తూ ఈక్రింది శ్లోకమును చదువుకొనవలెను.

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపం పూజా క్రియాదిషు
యానసంపూరతాంయాతి సద్యోవందే మహేశ్వరం
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

Telugu vratalu
www.greatertelugu.com
# రథసప్తమీ వ్రతకల్పము

అనేక మయాకృతేన కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీ సూర్యనారాయణ ఏతత్ఫలం

శ్రీ సూర్యాయనారాయణార్పణమస్తు అంటూ అక్షతలు నీటితోపాటు అరవేణంలో వదలవలెను. పిమ్మట ' శ్రీ సూర్యనారాయణమూర్తి ప్రసాదం శిరసాగృహ్ణామి ' అనుకొని స్వామివద్ద అక్షతలు తీసుకొని తమ తమ తలలపై వేసుకొనవలెను.

ఆ పిదప పసుపు గణపతి ఉన్న పళ్లెము నొకసారి పైకి ఎత్తి తిరిగి క్రింద ఉంచి పళ్లెములో ఉన్న పసుపు గణపతిని తీసి దేవుని పీఠముపై నుంచవలెను. దీనిని ఉద్వాసన చెప్పటం అంటారు.

ఓం శ్రీ గణాధిపతయే నమః యధాస్థానం ప్రవేశయామి. శోభనార్థం పునరాగమనాయచ అని ఉద్వాసన పలుకుతారు.

పూజావిధానం సంపూర్ణమ్.

## రథసప్తమీ వ్రతకథ

యుధిష్ఠిరుడు శ్రీకృష్ణుని ఈవిధంగా అడిగెను.

'ఓ కృష్ణా! రథసప్తమినాడు చేయవలసిన విధివిధానము నాకు తెలియజేయుము అనగా... శ్రీకృష్ణుడిలా జవాబిచ్చెను.

శ్లో॥ అత్రవ్రతే షష్ఠ్యామేకభుక్త్వం కృత్వా సప్తమ్యామరుణోదయ వేళాయాం - శిష్టాచారాత్ సప్తార్కపర్ణానిసప్తబదరీ పత్రాణివాశిరసినిధాయ ॥

మాఘ శుద్ధ షష్ఠి రోజున స్నానం చేసికొని, దేవపూజ నిర్వర్తించి సూర్యాలయానికి వెళ్లి భగవనానుణ్ణి ఆరాధించాలి. ఇంటికివచ్చి అతిథులతో బంధుమిత్రులతో సహా (నూనె చేరని పదార్థాలతో) భోజనం చేయాలి. రాత్రి నిరాహారుడై నేలపైన పరుండాలి. తరువాత సప్తమినాడు ఉదయాన్నే లేచి సర్వాలంకృతమైన రథం నిర్మించి, మంటపం మధ్యనుంచి కుంకుమ గంధాక్షతలతో పూజించి, పూలహారాలతో అలంకరించి, సంపూర్ణ లక్షణమైన సూర్యవిగ్రహాన్ని రథంలో ఉంచి అర్చించాలి. నివేదన చేయాలి. రాత్రి జాగారం చేసి (నిదురపోకుండా మేలుకొని) అష్టమినాడు ఉదయాన స్నానంచేసి బ్రాహ్మణులకు కోరిన దానాలివ్వాలి. ఆ రథాన్నీ, రెండు రక్త వస్త్రాలను (ఎర్రని వస్త్రాలను), రక్త వర్ణపు (ఎర్రని) ఆవునూ గురువుకు దానమివ్వాలి. ఈ వ్రతం ఆచరిస్తే భాస్కర ప్రసాదంవల్ల నీ కుమారుడు మహా తేజస్వి అవుతాడు.

Telugu vratalu
www.greatertelugu.com

అపూర్వ బలపరాక్రమవంతుడై సమస్త భోగాలను అనుభవించి, నిరాటంకంగా రాజ్యం పరిపాలించి, సూర్యలోకం పొంది, అక్కడ ఒక కల్ప పర్యంతం ఉండి, తరువాత చక్రవర్తిత్వంపొందుతాడుఅనిచెప్పాడు.ఇంకను ఈ రోజున (రథసప్తమి రోజున) సూర్యదేవుడికి క్షీరాన్నం నివేదన (నైవేద్యం) చెయ్యాలి. ఈ ప్రసాదాన్నే ఎందుకు నివేదన చెయ్యాలనే దానికి కూడా ఒక కారణమున్నది. దక్షయజ్ఞం జరిగినప్పుడు అల్లుడైన శివునికి పరాభవం కలిగింది. శివుడు ఉగ్రుడై మామమీదకు వీరభద్రుణ్ణి పరివారంతోసహపంపించాడు. వీరభద్రుడి వీరవిహారంతో దేవతలందరూ దెబ్బతిన్నారు. ఆ సందర్భంలోనే సూర్యుడికి పళ్లన్నీ రాలిపోయి బోసివాడయ్యాడు. కనుకనే సూర్యదేవుడికి అమూల్యమైన ప్రసాదం క్షీరాన్నంఅని చెబుతారు.ఈ మాఘమాసంలోని నాలుగు ఆదివారాలు కూడ సూర్యునికి ప్రత్యేక పూజను నిర్వహించి పాలు పొంగించి క్షీరాన్నం చేసి నైవేద్యం పెడతారు అని ఈవిధంగా చెప్పిన కృష్ణునితో యుధిష్ఠిరుడు ఈ వ్రతమును ఆచరించినచో చక్రవర్తి కాగలరని నీవు చెప్పియుంటివి. ఇంతకుముందు భూలోకమున ఎవరు ఈ వ్రతమును ఆచరించిరి అట్లు ఆ వ్రతఫలము యెవ్వరికైననూ ప్రాప్తించినదా?' అని పలుకగా కృష్ణుడు ఈ వ్రతమును గురించిన కథను ఈవిధంగా చెప్పసాగెను.

రథసప్తమీ వ్రతం ఆచరిస్తే చక్రవర్తి పదవి వస్తుందని నిరూపించే కథ భవిష్యపురాణంలో ఉన్నది.దీన్నిధర్మరాజుకు శ్రీకృష్ణుడు తెలియజేసెను. కాంభోజదేశమున యశోవర్తియను చక్రవర్తి యుండెను. ఆయన వృద్ధాప్యమున ఆయన కుమారులందరుసర్వరోగములచేత బాధపడుచున్న వారైరి. అట్టి కర్మ పరిపాకము (చేసిన పాపములయొక్క ఫలము) యెందువలన కల్గెనో తెలుపవలసినదని ఒకానొక బ్రాహ్మణశ్రేష్ఠుని అడిగెను.అట్లడిగిన రాజుతో 'ఓ రాజా! వీరు వీరి పూర్వజన్మలో వైశ్యకులమున జన్మించి మిక్కిలి లోభులై (పిసినారులై) యుండిరి. అందుచేత వీరిట్టి రోగములకు గురికావలసిన వారైరి. వారి రోగనివారణకు రథసప్తమిరోజున జరుగు కార్యక్రమమును చూడవలెను. ఆవిధముగా వారావ్రతము చూచినంత మాత్రమున దాని మాహాత్మ్యముచే వారి పాపములు పోవును. గాన, వ్యాధితో బాధపడువారిని గొనివచ్చి ఆ వ్రతవైభవము వారికి చూపవలెను'అని బ్రాహ్మణుడు చెప్పగా, రాజు 'అయ్యా! ఆవ్రతమెట్లు చేయవలెనో దాని విధివిధానమేమో తెలుపు'డని ప్రార్థించెను.

Telugu vratalu -
www.greatertelugu.com



అందులకా బ్రాహ్మణుడు ఓరాజా ఏ వ్రతము చూచినంత మాత్రమున జడత్వము నశించిపోవునో ఆ రథసప్తమి అను పేరుగల వ్రతము సర్వులూ ఆచరించదగినది. ఆ వ్రత ప్రభావమున సకల పాపములూ హరించి, చక్రవర్తిత్వము గల్గును. ఆ వ్రతవిధానము తెలుపుచున్నాను శ్రద్ధగా వినుము.

మాఘమాసమందలి శుక్లపక్షమున వచ్చు షష్ఠి తిథి దినమున గృహస్తు (యజమాని) యీ వ్రతమాచరింతునని తలవవలెను. పవిత్ర జలములుగల నదులలోగాని, చెఱువునందుగాని, నూతియందుగాని తెల్లని నువ్వులతో విధివిధానముగా స్నాన మాచరించవలెను లేదా ఇలవేలుపులకు, కులవేలుపులకు, యిష్టదేవతలకు మ్రొక్కి పూజించి అటుపిమ్మట సూర్యదేవాలయమునకు పోయి ఆయనకు నమస్కరించి, పుష్పములు, ధూపములు, దీపములు అక్షతలతో శుభప్రాప్తి కొరకు పూజించవలెను. పిదప స్వగృహమునకు వచ్చి పంచయజ్ఞముగావించి, అతిథులతో సేవకులతో, బాలకులతో భక్ష్యభోజ్యములు ఆరగించవలెను. ఆ దినమున తైలము శరీరమునకు పూసుకొని స్నానము చేయరాదు. ఆ రాత్రి వేదపారంగతులగు విప్రులను పిలిపించి, సూర్యభగవానునివిగ్రహాన్నినియమముప్రకారముపూజించి,సప్తమితిథిరోజుననిరాహారుడై, భోగములను విసర్జించవలెను. భోజనాలకు పూర్వము 'ఓ జగన్నాథుడా!నేనుచేయబోవు ఈరథసప్తమీవ్రతమునునిర్విఘ్నముగాపరిసమాప్తి చేయించవలసినదిగా వేడుచున్నాను' అని వుచ్ఛరించుచు, తన చేతిలోగల జలమును, నీటిలో విడువవలెను. అట్లు నీటిని విడిచిపెట్టి,బ్రాహ్మణులు,తానుగృహమునవేలపైనారాత్రిశయనించిజితేంద్రియుడైయుండి, ఉదయమునలేచి, నిత్యకృత్యము లాచరించి శుచియై యుండవలెను. ఒక దివ్యమైన సూర్యరథాన్ని దీపమాలికలతోను, చిరుగంటలతోను, సర్వోపచారాలతోను తయారుచేసి, సర్వాంగములను రత్నాలు, మణులతో అలంకరించవలెను.బంగారుతోగాని, వెండితో గానిగుఱ్ఱాలను,రథసారథినీ,రథమునూ తయారుచేసి మధ్యాహ్నవేళ స్నానాదికములను నిర్వర్తించుకొనవలెను. వదరు బోతులను, పాషండులను, దుష్టులను విడిచిపెట్టి ప్రాజ్ఞులు, సౌరసూక్త పారాయణ చేయుచుండగా నిజగృహము చేరవలెను. పిమ్మట తన నిత్యకృత్యములను పూర్తిచేసుకొని స్వస్తి బ్రాహ్మణవాచకములతో వస్త్రమండప మధ్యభాగమున రథమును స్థాపించవలెను. కుంకుమతోను,సుగంధద్రవ్యములతోను, పుష్పములతోనుపూజించి,రథమునుపుష్పములతోను,దీపములతోనుఅలంకరించవలెను. అగరు ధూపములుంచవలెను.

Telugu vratalu -
www.greatertelugu.com


రథమధ్యమున నున్న సూర్యుని సర్వసంపూర్ణముగా అర్చన చేయవలెను. ధనలోభము చేయరాదు. లోభియై ధనమును ఖర్చు చేయుటకు మనస్సంగీకరించనిచో వ్రతము వైఫల్యమును, దానివలన మనస్సు వికలత్వమును పొందును. పిమ్మట రథాన్నీ, రథసారధినీఅందుగలసూర్యభగవానునీపుష్ప,ధూప,గంధ,వస్త్ర,అలంకార,భూషణాదులు నానావిధ ఫలభక్ష్యాదులుగల నైవేద్యాలతో పూజించి యీ క్రిందివిధముగా దివాకరుని స్తోత్రము చేయవలెను.

ఓ భాస్కరా! దివాకరా! ఆదిత్యా! మార్తాండా! గ్రహాధిపా! అపాంనిథే! జగద్రక్షకా! భూతభావనా! భూతేశా! భాస్కరా! ఆర్తత్రాణ పరాయణా! హరా! అచింత్యా! విశ్వసంచారా! విభో! హే విష్ణో! ఆదిభూతేశా! ఆదిమధ్యాన్త రహితా! భాస్కరా!

ఓ జగత్పతే! భక్తిలేకున్నను, క్రియాశున్యమయినను నేను చేసిన అర్చనకు నీ సంపూర్ణ కటాక్షమును చూపుము' పైవిధముగా మనస్సులో తాను వేడిన కోరికను సఫలీకృతం చేయవలెనని భాస్కరుని ప్రార్థించవలెను.

ధనహీనుడయినను, విధిప్రకారము అన్నికార్యములు చేయవలెను. రథము, సారథి, గుఱ్ఱములు,వివిధరకాలరంగులతోలిఖించినబొమ్మలు,యేడుఅయినజిల్లేడు పత్రములతో సూర్యభగవానుని శక్తికొలదీ పూర్వము చెప్పినట్లు విధివిధానముగా పూజించవలెను. పురాణ,శ్రవణ,మంగళగీతాలతో మంగళవాద్యాలతో ఆరాత్రి జాగరణచేసి, పుణ్యకథలను వినవలెను.పిమ్మట రథయాత్రకు బయలుదేరి సూర్యుని మనస్సున ధ్యానము చేయుచు ప్రాతఃకాలమునలేచి స్నానకృత్యము నిర్వ ర్తించుకొని బ్రాహ్మణులకు తృప్తిగా భోజనము పెట్టి, వివిధ రత్నభూషణములతో, ధాన్యాదులతో, వస్త్రాలతోతృప్తిపరచవలెను.అట్లు చేసిన అశ్వమేధయాగము చేసిన ఫలము లభించును అని బ్రహ్మవిదులు చెప్పిరి. పిమ్మటయధాశక్తిదానమునీయవలెను. ఈ రథమును తమపురోహితులయిన గురుదేవులకురక్త(ఎర్రరంగు)వస్త్రయుగళంతోసమర్పించవలెను. ఆవిధంగా చేసినచో యెందుకుజగత్పతిగాకుండను?కాన,సర్వయత్నములచేతనూరథసప్తమివ్రతమాచరించవలెను. దానివలనభాస్కరానుగ్రహముగల్గిమహాతేజులు, బలపరాక్రమవంతులుఅయి విపుల భోగములననుభవించిరాజ్యమునునిష్కంటకముగాచేసికొందురు.ఈరథసప్తమివ్రతమునుచేసినచోపుత్రపౌత్రులను బడసి చివరగా సూర్యలోకము చేరుదురు. అక్కడ ఒక కల్పకాలముండి చక్రవర్తిగా జన్మించి ఆ పదవి ననుభవించును'.

Telugu vratalu
www.greatertelugu.com


శ్రీకృష్ణుడు చెప్పుచున్నాడు:

ఈవిధంగా ఆ ద్విజోత్తముడు సర్వవిషయములను చెప్పి తనదారిని తాను పోయెను. రాజుఆబ్రాహ్మణశ్రేష్ఠుడుపదేశించిన రీతిగా ఆచరించి సమస్త సౌఖ్యములననుభవించెను. ఈవిధముగా ఆరాజపుత్రులు చక్రవర్తిత్వమును పొందిరి. ఈ కథను భక్తితో యెవరు విందురో వారికి భానుడు సంతసించి మంచి ధనధాన్య సంపదలనిచ్చును. ఈవిధముగా బంగారుతో చేయబడిన సారథీ గుఱ్ఱాలతో గూడుకొనిన శ్రేష్ఠరథమును మాఘమాస సప్తమిరోజున యెవరు దానము చేయుదురో వారు చక్రవర్తిత్వమును పొందగలరు.

ఇతి రథసప్తమీ వ్రతకథా సంపూర్ణం.